క్లుప్తంగా

పేదల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు



చెక్కులు అందజేస్తున్న నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): పేదల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్, టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని ఉత్తులూర్‌కు చెందిన నితిన్‌కు రూ.60 వేలు, మల్లేశ్‌కు రూ.17 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రిల్లో రూ.10 లక్షల వరకు వైద్యసేవలను అందిస్తుందని, వీటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జనార్దన్, నాయకులు సత్యం, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

బయోసైన్స్ పోటీలు



బయోసైన్స్ టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో చేగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు రేవతి, సూర్యకళ, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో చందాయిపేటకు చెందిన స్పందన, ద్వితీయ స్థానంలో చేగుంటకు చెందిన ఇందు సాధించగా వీరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బయోసైన్స్ ఫోరం మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజిరెడ్డి, రేఖ, హెచ్ఎం రఘుపతి, ఉపాధ్యాయులు రావులవెంకటేశ్, విఠల్‌రెడ్డి, భవానీ, మల్లారెడ్డి, మణిరాం, శేఖర్, వెంకటేశ్, సురేందర్, శ్రీవాణి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి



విద్యార్థులకు న్యాపికిన్స్‌లను అందజేస్తున్న వైద్యులు

మనోహరాబాద్(తూప్రాన్): విద్యార్థులు నిరంతరం పరిశుభ్రతను పాటించాలని పీహెచ్‌సీ వైద్యురాలు జ్యోత్స్న అన్నారు. సోమవారం హైదరాబాద్‌కు చెందిన సత్యసాయి సేవా సమితి సభ్యులు కేవీఎస్ సాయికుమార్, శబరీష్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ విద్యార్థులకు న్యాపికిన్స్‌లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎప్పటికప్పుడు తమ చేతులను శుభ్రం చేసుకోవాలని, దుస్తులను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌ఓ గౌతమి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ వార్డులో నీటి సమస్య

నర్సాపూర్: మున్సిపాలిటీలోని నాల్గవ వార్డులో నీటి సమస్య తలెత్తి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వార్డు కౌన్సిలర్ యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. వార్డు పరిధిలో ప్రభుత్వ వసతి గృహం సమీపంలో పైపులైన్ నుంచి నీళ్ల లీకవుతున్నందున వార్డులో కొంత ఏరియాకు చాలా రోజులుగా నల్లాల ద్వారా రెండు బిందెల నీరు వస్తున్నాయని చెప్పారు. పైపులైన్ పాడైన విషయాన్ని మున్సిపల్ అధికారులకు, మిషన్ భగీరథ అధికారులకు చెప్పినా.. ఎవరు స్పందించలేదని ఆరోపించారు. పట్టణంలో కొందరు వ్యక్తులు తమ ఇంటి నల్లాలకు ఉన్న బాల్స్ తొలగించడంతో ఇతరులకు నల్లాల ద్వారా నీరు తక్కువగా వస్తుందన్నారు. పైపులైన్‌కు మరమ్మతులు చేసి నీటి ఇబ్బందులను తొలగించాలని కోరారు.

సిటీ ప్యాలెస్ హోటల్‌పై జరిమానా

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ ఎదుట ఉన్న సిటీ ప్యాలెస్ హోటల్‌పై జరిమానా విధించినట్లు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు సోమవారం తెలిపారు. సిటీ ప్యాలెస్ హోటల్‌లో పాడైపోయిన సమోసాలు ఇచ్చారని కస్టమర్లు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో హోటల్‌లోని సమోసాలను పరిశీలించగా, పాడైపోయి ఉన్నట్లు తేలడంతో రూ. 1000 జరిమానా విధించినట్లు వివరించారు. హోటల్లో తినుబండారాలను ఎప్పటికప్పుడు తయారుచేసి పరిశుభ్రంగా కస్టమర్లకు అందించాలని సూచించామన్నారు.

సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలి

పంచాయతీ కార్యదర్శులు

కౌడిపల్లి(నర్సాపూర్): ఇందిరమ్మ ఇళ్ల సర్వే నుంచి మినహాయింపును ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి సిరరాజొద్దీన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు ఇప్పటి వరకు ప్రజాపాలన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్‌లైన్ కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో ప్రత్యేక అధికారులతో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని ఈ సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పనివేలలు కేటాయించి, స్పష్టమైన జాబ్ చార్టును తెలియచేయాలని కోరారు. కార్యదర్శులకు ట్యాబ్, సిమ్ కేటాయించాలన్నారు. మూడు నెలలుగా ఎలాంటి సెలవులు ఇవ్వకుండా పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్, ప్రభాకర్, సలీం, సౌజన్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే మినహాయించాలి

చేగుంట(తూప్రాన్): పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘం మండలాధ్యక్షుడు ఎల్లం మాట్లాడుతూ.. ప్రజాపాలనలో పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. పని ఒత్తిడి దృష్టిలో ఉంచుకొని పంచాయతీ కార్యదర్శులకు ప్రజాపాలన అంశాల్లో కేవలం ఇందిరమ్మ ఇళ్ల సర్వేనుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఎంపీడీఓ చిన్నారెడ్డికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, నాగరాజు, స్వామి, ప్రశాంత్, సువర్ణ తదితరులు ఉన్నారు.



కౌడిపల్లిలో ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు



చేగుంట ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు



శివ్వంపేట(నర్సాపూర్): ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

ఇబ్బందులు పడుతున్నాం

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల్లో లబ్ధిదారులు గుర్తింపులో అనేక ఇబ్బందులు పడుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే నుంచి తమకు వెసులుబాటు కల్పించాలని మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీఓ నాగేశ్వర్‌గుప్తాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు రమాదేవి, రఘువేంద్రబట్టచార్యులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై పంచాయతీ రాజ్ శాఖ నుంచి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సర్వే చేసేందుకు ఇతర గ్రామాల కార్యదర్శులను డిప్యూటేషన్ వేయాలన్నారు. ఒక్కో కార్యదర్శికి 200 కుటుంబాల నమోదుకు లాగిన్ ఇవ్వాలని, సెలవు దినాల్లో మినహాయింపు ఉండాలన్నారు. పంచాయతీల్లో నిధులు లేక పలు పనులు చేసేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

నర్సాపూర్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని మండలంలోని బ్రాహ్మణపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీశైలం అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పల్లె జీవన్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య వీరమని మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లల చదువు కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఆమెకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుధీర్ కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ ఆనంద్, నరసింహారెడ్డి, సాయిరెడ్డి, వనజ పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందించిన జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులు

జీవితంలో ఆధ్యాత్మికత ఎంతో ముఖ్యం

ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, ప్రభాకర్

మనోహరాబాద్(తూప్రాన్): ప్రస్తుత జీవన గమనంలో ఆధ్యాత్మిక ఎంతో ముఖ్యమని ఆధ్యాత్మికత ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, చింతాప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని కాళ్లకల్ గ్రామానికి చెందిన పురం గిరధర్ పడిపూజను మండల కేంద్రంలోని శుభం గార్డెన్‌లో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పురం నవనీత, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చెన్నాపూర్‌లో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామంలో సోమవారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. అనంతరం స్వాములు ఇరుముడితో శబరిమల అయ్యప్పస్వామి సన్నిధానంకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మురళీధర్‌రెడ్డి, భిక్షపతి, ఆంజనేయులు, ఉన్నారు.



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, చింతా ప్రభాకర్

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

అదనపు కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్‌ల ఫోరం నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సర్పంచ్‌ల ఫోరం సభ్యులు అదనపు కలెక్టర్ నగేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌ను తమకు రావాల్సిన పెండింగ్ బిల్లుల గురించి వివరించారు. గ్రామాల్లో తాము పనులు చేసి అప్పులపాలయ్యామని తెలిపారు. ప్రభుత్వం తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే అందించాలని కోరారు. అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో చిన్నశంకరంపేట సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు పూలపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, దయానంద్, ప్రభాకర్, సుధాకర్ ఉన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన సర్పంచ్‌ల ఫోరం నాయకులు

ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలి

నర్సాపూర్ రూరల్: విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలని నర్సాపూర్ ఎంఈఓ తారాసింగ్, తెలంగాణ బయోసైన్స్ ఫోరం మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జీవశాస్త్రంపై మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, తెలంగాణ బయోసైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, హెచ్ఎం విఠల్, సామ్యా నాయక్, అరుణ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట ఉన్నత పాఠశాలలో..

పాపన్నపేట(మెదక్): విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి టాలెంట్ టెస్ట్‌లు ఉపయోగపడుతాయని తెలంగాణ బయో సైన్స్ ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో జరిగిన టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో 32 మంది విద్యార్థుల్లో ప్రతిభ కనబర్చిన ఇద్దరిని జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మహేశ్వర్, టీచర్లు నసీరొద్దీన్, కరుణాకర్, నాయుడు, శివశంకర్, శ్రవణ్‌కుమార్, ఇందిర ఉన్నారు.

మనోహరాబాద్‌లో..

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరాబాద్ ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బయోసైన్స్ ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. సోమవారం తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించినట్లు ఎంఈఓ మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పదో తరగతి, కేజీబీవీ విద్యార్థులకు బయోసైన్స్ ప్రతిభా పరీక్షలు నిర్వహించామన్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశామన్నారు. వీరిని జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ రూరల్: విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ తారాసింగ్



మనోహరాబాద్(తూప్రాన్): విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ మల్లేశం



పాపన్నపేట ఉన్నత పాఠశాలలో..

చదువుతోనే బంగారు భవిష్యత్

ఎంఈఓ నీలకంఠం

మెదక్‌జోన్: చదువుతోనే బంగారు భవిష్యత్‌ను నిర్మించుకునే అవకాశం ఉందని మెదక్ మండల ఎంఈఓ నీలకంఠం అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో సోమవారం మెదక్ మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభ పోటీ పరీక్షను నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. తెలుగు మాధ్యమంలో ప్రథమ బహుమతి చరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజ్‌పల్లి, ద్వితీయ బహుమతి అరుణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్త భూపతిపూర్, ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ బహుమతి తస్నీమ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల మెదక్, ద్వితీయ బహుమతి భానుప్రకాష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజ్‌పల్లి సాధించారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీవశాస్త్ర ఫోరం ప్రధాన కార్యదర్శి మెరుగు నరేందర్, అధికారులు ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి అశోక్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు అరుణకుమారి, సృజన తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎంఈఓ నీలకంఠం

రైల్వేగేటుతో నిత్యం ఇక్కట్లు

తూప్రాన్: మున్సిపల్ పరిధిలోని తూప్రాన్–నర్సాపూర్ రహదారిపై బ్రాహ్మణపల్లి రైల్వేగేటుతో వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. సికింద్రాబాద్ నుంచి నిజామాబాద్‌కు నిత్యం 25 రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి. రైలు వచ్చే సమయంలో రైల్వేగేటు వేసిన కాపాలదారుడు రైలు వెళ్లాక గేటు సాంకేతిక లోపం కారణంగా కొన్ని రోజులుగా గేటు తెరుచుకోవడం లేదు. ఫలితంగా వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం సాయంత్రం రైల్వేగేటు తెరుచుకోలేదు. దీంతో ప్రయాణికులు సుమారు గంటసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలు, కళాశాలలను ఇంటికి వెళ్లాల్సిన విద్యార్థులు సైతం అవస్థలు పడ్డారు. రైల్వే అధికారులు స్పందించి రైల్వేగేటులో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని సరిచేయాలని కోరుతున్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



శివ్వంపేట(నర్సాపూర్): పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు



రామాయంపేట(మెదక్): మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు



వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో..

రామాయంపేట(మెదక్): మండల వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ సర్పంచ్‌ల ఫోరం జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము అప్పులు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేశామని, బిల్లులు రాకపోవడంతో అప్పులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నర్సాగౌడ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, మాజీ సర్పంచ్‌లు, మండల ఉపాధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లను ఎస్ఐ రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో మండలంలోని మాజీ సర్పంచ్‌లు ఎల్లం(నాగ్సాన్‌పల్లి), సాయిలు (తునికి), సంజీవ్(ముద్రాజ్‌పల్లి) తదితరులు ఉన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, మల్లేశంగౌడ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి లక్షల రూపాయలు అప్పులు తెచ్చి ఖర్చుచేశామని అన్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. తమ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేశాయని డిమాండ్ చేశారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

పాపన్నపేట(మెదక్): పాపన్నపేటలో మండల స్థాయి సీఎం కప్ ఆట పోటీలు మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విష్ణువర్ధన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఇందులో కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్, కోకో, యోగాతో పాటు అథ్లెటిక్ పోటీలు ఉంటాయని చెప్పారు. మిగతా వివరాలకు నరేష్ కుమార్, రమేశ్‌కుమార్ 62813 50097, 90107 35121 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల స్థాయిలో మంగళవారం నుంచి గురువారం వరకు సీఎంకప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బుచ్చనాయక్ సోమవారం తెలిపారు. మండల పరిధిలోని గోమారం ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలను నిర్వహిస్తారని చెప్పారు.

తునికి ఎంజేపీ గురుకుల పాఠశాలలో..

కౌడిపల్లి(నర్సాపూర్): సీఎం కప్ క్రీడలు మంగళవారం నుంచి మండలంలోని తునికి ఎంజేపీ గురుకుల పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తామనిని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఉత్సాహం ఉన్న క్రీడాకారులు ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు. గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటలకు క్రీడాపోటీలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరిబాబు, పీడీ రమేశ్, పీఈటీలతో కలిసి ఎంపీడీఓ గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించారు.

డేటా ఎంట్రీ బిల్లులు చెల్లించండి

మెదక్ కలెక్టరేట్: అంగన్‌వాడీ పోషణ ట్రాకర్ ఆన్‌లైన్ డేటా ఎంట్రీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మెదక్‌లో వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడి టీచర్లు 3, 4 ఏళ్లుగా కేంద్ర యాప్ పోషణ్ ట్రాకర్, ఎఫ్ఎస్‌టీఎస్ లబ్ధిదారుల వివరాలు ప్రతీనెల ఆన్‌లైన్ ఎంట్రీ చేస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలతో పాటు 6 నెలల నుంచి 6 ఏళ్ల వరకు ఉండే పిల్లల వివరాలు ఆన్‌లైన్ చేస్తామన్నారు. ప్రతీనెల సీమంతాలు, పుట్టిన రోజులు, తదితర కార్యక్రమాలు చేస్తే నెలకు రూ.500 ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటికీ ఈ బిల్లులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. టీచర్లు సొంతంగా ఖర్చులు భరిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు అదనపు కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

12న అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేటలో అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం నిర్వహిస్తామని కృష్ణస్వామి తెలిపారు. గురువారం ఉదయం గణపతి హోమం, స్వామివారి అభిషేకం, మహా పడిపూజ ఉంటుందని, భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

అప్పలకుప్ప చేసిన బీఆర్ఎస్

దుబ్బాకటౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన సంబురాలు

జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు.



రామాయంపేటలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తూప్రాన్‌లో ..



నిజాంపేటలో ..

రేషన్ బియ్యం పట్టివేత

శివ్వంపేట(నర్సాపూర్): అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. తూప్రాన్–నర్సాపూర్ హైవేపై సోమవారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా మహీంద్ర ట్రాలీ వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గుర్తించి ,పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ రేషన్ బియ్యం వాహనం స్వాధీనం చేసుకున్న విషయం సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం ఇచ్చామని ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సివిల్ సప్లయ్ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి, అనంతరం ఎన్ని క్వింటాళ్ల బియ్యం ఉన్న విషయం తెలుస్తుందని చెప్పారు.

సన్మానం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ ఏపీజీవీబీలో కాంట్రాక్ట్ అటెండర్‌గా విధులు నిర్వర్తించిన వెంకట్రామ్‌కు అటెండర్ కొలువు శాశ్వతం అయింది. దీంతో పాటు నర్సాపూర్ ఏపీజీవీబీకి బదిలీ అయ్యాడు. చిట్కుల్ బ్యాంకులో 22 ఏళ్ల పాటు కాంట్రాక్ట్ అటెండర్‌గా విధులు నిర్వర్తించిన అతన్ని సోమవారం బ్యాంకు మేనేజర్ చంపాలాల్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకుడు విఠల్‌రెడ్డి ఉన్నారు.



చిట్కుల్ ఏపీజీవీబీలో వెంకట్రామ్‌ని సన్మానిస్తున్న బ్యాంకు సిబ్బంది